ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 1 డిసెంబర్ 2024


# మౌంట్ ఓపెరాలో ఎస్.వీ.ఎన్ చిన్నారుల హల్‌చల్

## 300 మంది విద్యార్థులతో ఒక రోజు టూర్ లో చిన్నారుల సందడి

**దగ్గరుండి ఏర్పాట్లు చేసిన స్కూల్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ మాధురి డైరెక్టర్లు హిమాంశు, వృతిక్, చైత్రశ్రీ**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్ : యాదగిరిగుట్ట ఎస్ వి ఎన్ డిజిటల్ హై స్కూల్ విద్యార్థులు శనివారం మౌంట్ ఒపేరా లో పిక్నిక్ సందర్భంగా హల్చల్ చేశారు. సుమారు 300 మంది విద్యార్థులు యాదగిరిగుట్ట నుంచి 60 కిలోమీటర్ల దూరంలోని మౌంట్ ఒపేరాకు ఉదయం 10 గంటల వరకు చేరుకున్నారు అక్కడ విద్యార్థిని విద్యార్థులకు

ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ మాధురి డైరెక్టర్లు హిమాంశు, వృతిక్, చైత్రశ్రీ లకు మౌంట్ ఒపేరా మేనేజింగ్ డైరెక్టర్ ముప్పా భవ్య ఆమె పరివారం ఈ సందర్భంగా వెల్కమ్ డ్రింక్ ఇచ్చి స్వాగతం పలికారు.

ముందుగా రైడ్స్ లో ఆరితేరిన చిన్నారులు ఆ తర్వాత మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వాటర్ గేమ్స్ లో తలమునకలయ్యారు. స్విమ్మింగ్ పూల్ లో తమ సత్తా చూపించారు. వింటర్ సీజన్ అయినప్పటికీ విద్యార్థిని, విద్యార్థులు చలిని లెక్కచేయకుండా వాటర్ గేమ్స్ పై గల మక్కువతో ఎక్కువసేపు ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా గడిపారు. రెయిన్ డాన్స్ లో సత్తా చూపించారు. తెలంగాణ జానపదాలను... అట్లాగే పేరు పొందిన సినిమా పాటల పైన రెయిన్ డాన్స్ లో ఆడిపాడుతూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో జాగ్రత్తగా విద్యార్థిని విద్యార్థులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకున్నారు. సాయంత్రం 6:30 గంటలకు యాదిగిరిగుట్టకు తిరిగి వెళ్లారు.

### డైరెక్టర్ వృతిక్ ను అభినందించిన యాజమాన్యం

ఈ సందర్భంగా ఎంతో శ్రమించి టూర్ ను సక్సెస్ చేసిన పాఠశాల డైరెక్టర్ గొట్టిపర్తి వృత్తిక్ ను పాఠశాల ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపల్ మాధురి అభినందించారు. చక్కటి నాయకత్వ లక్షణాలు కలిగి అందరినీ ఆకట్టుకునే గుణం కలిగిన వృతిక్ కు మంచి భవిష్యత్తు ఉన్నదని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి పాఠశాల పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేయాలని వారు ఈ సందర్భంగా హితవు పలికారు. టూర్ విజయవంతంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఎస్.వీ.ఎన్ ఛాంపియన్స్ కప్ అందుకున్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో శ్రమించి టూర్ సక్సెస్ లో ప్రధాన భూమిక పోషించారని ఈ సందర్భంగా వారిని కూడా అభినందించారు.






















